జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 16 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 9



## శివనామస్మరణతో.. మార్మోగిన శైవక్షేత్రాలు

మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ-స్మరణలతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగుతున్నాయి. పరమేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భీమేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామివారికి ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. భీమన్నను దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దాదాపు ఒక లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాత్రగ్రౌండ్, తదితర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

వివరాలు లోపలి పేజీల్లో






8

కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ
క్రియాశీలకంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు ..
క్యాంపు రాజకీయాలు హాట్ టాపిక్ ..

## మేయర్ పీఠంపై ఉత్కంఠ



## నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఏర్పాట్లు

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన బందోబస్తు

2

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



# మేడిపల్లిలో శివరాత్రి వేడుకలు



**మేడిపల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

మేడిపల్లి మండల కేంద్రంలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో పట్టు వస్త్రాల సమర్పించిన మేడిపల్లి సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య వీరికి ఆశీర్వచనం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సర్పంచ్ మకిలి దాస్ మాట్లాడుతూ గ్రామం ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ రమ్య, ఆర్మూరి హరీష్ , గోస్కి మధు ,నీలం నవీన్ , డబ్బా బాబు గౌడ్, మోతే కౌసల్య చారి, పంచాల రాజశేఖర్ , బండ్ల అనిల్, కేతవేనీ మహేందర్, ఆన్సర్ , గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**రాయికల్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గల శివాలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని దేవాలయాల్లో ఉదయం నుంచి శివయ్య దర్శనం కోసం భక్తులు బారువులు తీరారు. ఆలయాల వద్ద భక్తుల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పలు దేవాలయాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. కాగా మండలంలోని కొత్తపేట నాగాలయంలో రాయికల్ తహసీల్దార్ పట్టు వస్త్రాలు సమర్పంచి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల ఊరేగింపు సేవ



**బీర్ పూర్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రంబీర్ పూర్ మరియు నర్సింహుల పల్లె గ్రామాల్లో శివపార్వతుల ఊరేగింపు సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామాల వీధులన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. మనోహర అలంకరణ ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలు మరియు ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. గ్రామ ప్రదక్షిణ శివపార్వతుల ఊరేగింపు బీర్ పూర్ నుండి ప్రారంభమై నర్సింహుల పల్లె గ్రామాల గుండా సాగింది. భక్తులు తమ ఇంటి ముందర స్వామివార్లకు హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఏర్పాట్లు

## చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన బందోబస్తు

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**



సోమవారం నిర్వహించనున్న నూతన మున్సిపల్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం మరియు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ఏర్పాట్లను అధికార యంత్రాంగం సమగ్రంగా పరిశీలించింది. కార్యక్రమం ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపా రు. ఆర్డిఓ ఎన్. శ్రీనివాస్, డీఎస్పీ రాములు, మున్సి పల్ కమిషనర్ టి. మోహన్ కలిసి మున్సిపల్ కార్యాలయం ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం, అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల ని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేయాలని డీఎస్పీ రాములు ఆదేశించారు. సమావేశ మందిరంలో సీసీ కెమెరాలు, ప్రవేశ నియంత్రణ, భద్రతా సిబ్బంది నియామకం వంటి అంశాలపై చర్చించారు. కౌన్సిలర్లు, అధికారులు తప్ప ఇతరులకు అనుమతి ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ మాట్లాడుతూ, ప్రమాణ–స్వీకారం, ఎన్నికల ప్రక్రియ చట్టబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని తెలిపారు. అవసరమైన పత్రాలు, బ్యాలెట్ ఏర్పాట్లు, సీటింగ్ వ్యవస్థ, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డి.ఈ. నాగేశ్వరరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అక్షయ్ కుమార్, టీపీఓ రాజేంద్రప్రసాద్, సిఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, ఆర్వో వీర్జా అజ్మతుల్లా బేగ్, టిపిఎస్ అశోక్, ఏఈ దీపక్, వెంకటేష్, ముజీబ్ పాల్గొన్నారు. సోమవారం జరగనున్న కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

**ముఖ్య అతిథులుగా మద్దుల గోపాల్ రెడ్డి**

**ఎండపల్లి , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

మండలంలోని గొడిసెల పేటలో ఆదివారం రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్త మార్కండేయ స్వామి దేవాలయం పద్మశాలి సంఘం, యూత్ సభ్యులు ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కన్నుల పండుగ గా జరిగింది,ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సంఘ రమేష్ యాదవ్ పలు గ్రామాల సర్పంచులు పాల్గొనడంతో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు,ఈ సందర్భంగా వేద పండితులు అర్చకులు మఠం విజయ్ కుమార్ స్వామి ప్రముఖులను ఆశీర్వదించారు, అనంతరం గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ , పద్మశాలి సంఘం యూత్ సభ్యులు,గ్రామస్తులు ప్రముఖులను ఘనంగా సన్మానించారు,



# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కొడిమ్యాల, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**




మండలం గంగరాంతండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని తండావాసులు జీవనం సాగించాలని సూచించారు.తండాలో ఉన్న సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్, ఎమ్మార్వో కిరణ్ కుమార్,వివిధ గ్రామాల సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డి, అక్కేనపెల్లి గంగవ్వ, నాయకులు మేనేని రాజనర్సింగరావు,ముత్యం శంకర్, చిలివేరి నారాయణ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# రామేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రామగుండం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంతర్గం మండలం రాయదండి గ్రామంలోని శ్రీశ్రీ శ్రీ స్వయంభూ చిలుకల రామేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అభిషేకాలు, రుద్రపారాయణం, మహామంగళహారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి, అభివృద్ధి కోసం భగవంతుని ఆశీస్సులు కోరారు.







సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే మహత్తరమైన రోజు అని, శివభక్తులు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ శివారాధన చేయడం ఆనవాయితీ అని తెలిపారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న సదానందం ఉప సర్పంచ్ కోయిలాల పోచమ్మ మహేష్. గూడూరు లవన్ కుమాం ముఖ్య కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.

# 9వ వార్డు ఫలితంపై న్యాయపోరాటం చేస్తా: సూర శ్యామ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డులో దొంగ ఓట్ల ద్వారా విజయం సాధించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి తొర్రికొండ ప్రభాకర్‌పై ఎన్నికల కమిషనర్‌తో పాటు హైకోర్టును ఆశ్రయిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి సూర శ్యామ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సాయి గార్డెన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని ఆయన విమర్శిం చారు. ఎదురు దాడులు, బెదిరింపులతో తమ అభ్య ర్థుల విజయానికి ఎంతటికైనా దిగజారుతు న్నారని ఆరోపించారు. 9వ వార్డులో గెలుపొందిన ప్రభాకర్ ఇంటి నంబర్ 6-144/1లో కేవలం ఆరు ఓట్లు మాత్రమే ఉండగా, ఇతర వార్డులు మరియు హైదరా బాద్‌లో నివసించే వారి ఓట్లను బీఎల్ఓ సహకా రంతో ఆధార్ మార్పిడి చేసి నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మున్సిపల్ స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ పట్టించుకోలేదని, ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు.



వివిధ వార్డులకు చెందిన తనకు అనుకూలమైన వారిని ఒకే ఇంటి చిరునా మాపై నమోదు చేసి కేవలం నాలుగు ఓట్ల తేడాతో విజయం సాధించారని ఆరోపించారు. నైతికంగా విజయం తనదేనని, పూర్తి ఆధారాలతో ఎన్నికల కమిషనర్‌ను కలుస్తానని తెలిపారు. పార్లమెంటులో ఓటు చోరీపై ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ తమ పార్టీ అంతర్గత పరిస్థితులను గమనించాలన్నారు. ప్రజల ఓటుతో గెలవడం కాకుండా డబ్బులు పంపిణీ చేసి, తప్పుడు ఓట్లు నమోదు చేసి విజయం సాధిం చడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఓటింగ్ రోజున డబ్బుల పంపిణీ జరిగినట్లు కొన్ని ఛానళ్లలో ప్రసారం అయిన దృశ్యాలు ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో కొయ్యడ అజయ్, అక్బర్, మోసిన్, ఫయాజ్, అనిల్, కాళీచరణ్, వెంకటేష్, రాజు, రాకేష్, మహేష్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## టెన్త్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి
## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
ఉన్నత విద్యలో రాణించే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో మాట్లాడారు. విద్యార్థినీ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని,విద్యార్థులకు కీలమైన పదో వార్షిక పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇందుకు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షల్లో రాణించాలన్నారు. వార్షిక పరీక్షకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, అత్యంత కీలకంగా మారిన ఈ కొద్ది రోజులను విద్యార్థులు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. విద్యార్థులు అవగాహనతో ప్రణాళికాబద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఎక్కువన్నారు. అయితే చాలా మంది విద్యార్థులు గణత శాస్త్రమంటేనే బెంబేలెత్తిపోతుంటారని, విద్యార్థులు భయాన్ని వీడి గణితంపై శ్రద్ధ పెట్టాలన్నారు. సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కోసం కష్టపడి చదివాలనిదకోరారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధిస్తే నగదు రివార్డుతో పాటు బట్టలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా సేవాలాల్ జయంతి

## బంజారా నృత్యాలతో సేవా యాత్ర



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. గిరిజనలు సేవాలాల్ జయంతిని నిర్వహించారని గిరిజన నృత్యాలతో, కోలాటాలతో వారి సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలు చేయడం పలువురికి ఆకర్షణగా నిలిచింది .పల్లకి సేవ ఊరేగింపుతో 287వ సేవాలాల్ జయంతిని నిర్వహించిన సూర్య నాయక్ పలువురు వివిధ తండాల నుంచి గ్రామాల నుంచి ర్యాలీగా బస్టాండ్ వద్ద డీజే చప్పుడు పటాకులు నృత్యాలు నిర్వహించారు.

# సంత్ సేవాలాల్ జయంతి



**బీర్ పూర్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
బీర్ పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామంలో ఆదివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామస్థులు, తండావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోడ సాగర్ మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. తండా నాయక్ నాగవత్ రవీందర్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర తేజ నాయక్, అజ్మీర తులసీరామ్ మరియు తండా వాసులు పాల్గొన్నారు. మహిళలు సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.

# సేవలాల్ దేవాలయంలో హోమం

## ఊరేగింపు చేసిన నాయకంపల్లితండా ప్రజలు



**ధర్మారం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**
మండలంలోని నాయకంపల్లి తండాలో శ్రీ సేవలాల్ మహారాజ్ దేవాలయంలో ఉప సర్పంచ్ బానవత్ దేవమ్మ నర్సనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో హోమం కార్యక్రమం నిర్వహించారు.ఉదయం ప్రత్యేక పూజలతో కార్యక్రమం ప్రారంభమై,వేద మంత్రోచ్చారణల మధ్య హోమం ఘనంగా జరిగింది.తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవునికి మొక్కులు చెల్లించుకున్నారు.హోమం అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా భక్తి ర్యాలీ నిర్వహించారు.సంప్రదాయ దుస్తుల్లో యువకులు,పెద్దలు జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. వాహనంపై ఏర్పాటు చేసిన శబ్ద వ్యవస్థ ద్వారా భక్తి గీతాలు ప్రసారం చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేనేని రవి,భూక్య సాగర్,బానవత్ సంతోష్ నాయక్, ఆకునూరి పోశయ్య, నవనందుల వెంకటేష్,పల్లపు.వర్షిణి ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):



వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం (రేపటి ఈ నెల 16వ తేదీ) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు అందరూ వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సన్నిధి సేవలో తాడికల్ వాసులు



శంకరపట్నం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో తాడికల్ కు చెందిన యువకులు రెండు రోజులపాటు నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు, దాదాపు రెండు టన్నుల కర్బుజా 150 కిలోల సేపులు 200 కిలోల ద్రాక్ష 150 కిలోల నారింజ 200 కిలోల దోసకాయలు 1000 లీటర్ల పాలు మరియు మెడికేటెడ్ వాటర్ పంపిణీ చేశామని వ్యవస్థాపక సభ్యులు జనగాం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఆరు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘ సభ్యులను ఆలయ కార్య నిర్వహణ అధికారి పోలీస్ యంత్రాంగం భక్తులు ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో తాడికల్ గ్రామస్తులు బత్తిని శ్రీధర్ గౌడ్, కర్నాల రంజిత్,జనగాం శ్రీనివాస్, బండి స్వామి, మొలుగూరి శ్రీనివాస్, జనగాం ప్రభాకర్, జనగాం శీను, మహేందర్ రెడ్డి, దుర్గపు శ్రావణ్, చామంతుల కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు అభినందిస్తున్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఎండి.మంజూర్

### కల్వచర్ల శివాలయంలో ప్రత్యేక పూజలు

రామగిరి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి.మంజూర్ పాల్గొని మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. కుల, మత భేదాలకు అతీతంగా ఆలయ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలసి ప్రత్యేక పూజలలో పాల్గొనడం ద్వారా సామాజిక ఐక్యతకు బలమైన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండి మంజూరు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే మహాశివరాత్రి వేడుకలు ఇలాగే ఘనంగా కొనసాగాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆయన పాల్గొనడాన్ని గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తూ, మతసామరస్యాన్ని కాపాడే నాయకత్వానికి ఇది నిదర్శనమని అభినందించారు. లొంక కేసారం వార్డు సభ్యులు ఉగ్గే మల్లీశ్వరి, సది, రామ్మూర్తి, నామని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వీణవంకలో ఘనంగా మహాశివరాత్రి

## చిన్నారుల కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణ

వీణవంక, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక శివాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆహ్లాదపరిచాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ వేడుకలు గ్రామానికి పండుగ శోభను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సిరి సాయి ల కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుంచి మాతృభూమిపై మమకారంతో విచ్చేసిన చిన్నారులు వోరెం సిరి సాన్విత మరియు సాయి సుధీక్ష తమ అద్భుతమైన నృత్యాభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో, లయబద్ధమైన అడుగులతో, భావప్రకటనతో శివతాండవాన్ని ఆవిష్కరించి సభికుల ప్రశంసలు



అందుకున్నారు. కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులు, గ్రామ పెద్దలు చిన్నారులను అభినందించారు. ఈ ప్రతిభావంతులైన చిన్నారులు గద్వాల జిల్లాలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్న వీణవంకకు చెందిన వోరేం విజయ్ కుమార్ కుమార్తెలు కావడం విశేషం. చిన్న వయసులోనే కళా బాల, శివ నంది, నటరాజ్ పురస్కారాలు అందుకుని ప్రతిభ చాటారు. నాట్య మువ్వ, నంది, తెలంగాణ బెస్ట్ డాన్సర్ అవార్డులతో పాటు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తమ పేరు నమోదు చేయించుకోవడం గర్వకారణం.

శివరాత్రి పర్వదినాన శివాలయంలో జరిగిన ఈ నృత్య సమర్పణ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. గత మూడు సంవత్సరాలుగా సొంత ఊరిలో ప్రదర్శన ఇస్తుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఖ్యాతి గడించాలని గ్రామ పెద్దలు, ప్రజలు ఆశీర్వదించారు.

## పదవి ఒక్కరిది పెత్తనం మరొకరిది

తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లి గ్రామంలో మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికలలో చెక్కపల్లి శరణ్య సర్పంచ్ గా గెలుపొందారు, కానీ భర్త లింగారెడ్డి పెత్తనం చెలాయిస్తున్నాడని గ్రామస్తులు వాపోయారు. సర్పంచ్ శరణ్యను గ్రామసభలో గ్రామ సమస్యలపై ప్రశ్నిస్తే భర్త లింగారెడ్డి సమాధానం చెబుతున్నాడని పేర్కొన్నారు. భార్య సర్పంచ్ గా గెలిస్తే భర్త ఎలా పెత్తనం చేస్తాడని ప్రశ్నిస్తున్నారు. బహిరంగంగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినటువంటి సర్పంచ్ మరియు ఆమె భర్త అయినా లింగారెడ్డి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.




## కల్వచర్లలో శివరాత్రి ఉత్సవాలు

### భక్తులకు సేవలందించిన శ్రీ సత్యసాయి భజన మండలి



రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహే శ్వర స్వామి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించగా, చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా విచ్చేసిన భక్తుల కు కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో విశేష సేవలు అందించారు. ఉచిత పాదరక్షల శిబిరం ఏర్పాటు చేసి భక్తుల పాదరక్షలను భద్రపరిచే సేవలు అందించడంతో పాటు, క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసుల ద్వారా నీటి పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి రేండ్ల శారద శ్రీ సత్యసా యి ఫోటోకు పూలమాల వేసి, టెంకాయ కొట్టి ప్రారంభించారు. కన్వీనర్ నూక రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో 8 ఇంక్లైన్ కాలనీ సమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ. మల్లయ్య, కే. కిష్టయ్య, లక్ష్మినారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ. రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు. వారి సేవలను గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, సర్పంచి రేండ్ల శారద, ప్రజలు భజన మండలికి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీని ధిక్కరిస్తే చర్యలు

### ఏఐఎఫ్‌బి కార్పొరేటర్లకు విప్ జారీ

### ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) పార్టీకి చెందిన 15వ డివిజన్ కార్పొరేటర్ విపుల సాయి జ్యోతి, 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామలలకు పార్టీ విప్ జారీ చేసినట్లు పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తెలిపారు. ఆదివారం కరీంనగర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఏఐఎఫ్‌బి బి-ఫాంపై గెలిచిన కార్పొరేటర్‌ను బీజేపీలో చేర్చుకోవడం సిగ్గుచేటు అని విమర్శిం చారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఇతర పార్టీలో చేర్చుకోవడం అనైతికమని అన్నారు. మేయర్ ఎన్నిక కోసం బీజేపీ అనుచిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పూర్తి స్థాయి సంఖ్యాబలం




లేకపోవడంతో ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు కార్పొరేషన్‌లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న విషయంలో పార్టీ అధికారికంగా నిర్ణయం తీసుకోలేదని, సోమవారం ఉదయం 10 గంటలలోపు కేంద్ర, రాష్ట్ర కమిటీలు తుది నిర్ణయం వెల్లడిస్తాయని తెలిపారు. బీజేపీకి మద్దతు ఇచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. పార్టీ బీఫామ్‌పై గెలిచిన కార్పొరేటర్లు ఇతర పార్టీలకు వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, నగర అధ్యక్షుడు సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని లేదా కోఆప్షన్ మాదిగలకు కట్టబెట్టాలి

## ఎమ్మార్పీఎస్ డిమాండ్.




**జగిత్యాల, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు దళితులకు చైర్మన్ వైస్. చైర్మన్. కోఆప్షన్ నెంబర్లను కూడా ఇప్పటివరకు కేటాయించకపోవడం చాలా బాధాకరం అత్యధిక శాతం జగిత్యాల మున్సిపాలిటీ పరిపాలిం చింది కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా చూడడమే తప్ప జగిత్యాల మున్సిపాలిటీలో సమచిత స్థానం తగిన గౌరవం లభించలేదు గత పాలకులు పట్టించు కున్న పాపన్న పోలే ఎప్పటికైనా జగిత్యాల జిల్లా మంత్రిగా దళిత సామాజిక వర్గం నుండి దళితుల పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నగారు మాదిగ సామాజిక వర్గాన్ని ఆత్మ గౌరవంతో జీవించే విధంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఇట్టి విషయంలో జగిత్యాల శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. మాజీ మంత్రి వర్యులు. పెద్దలు జీవన్ రెడ్డి గారు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన. విజ్ఞప్తి చేస్తున్నాం. తప్పకుండా మాదిగలకు రాజకీయంగా జగిత్యాల మున్సిపాలిటీలో ప్రాతినిత్యం కల్పించే విధంగా చర్యలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ రాష్ట్ర మహిళా నాయకురాలు శ నిగారపు కాంతక్క మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో కన్వీనర్ పొడిటి సునీల్ మాదిగ పాల్గొన్నారు.

# విధుల్లో అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ



**వేములవాడ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** జాతర బందో బస్తు విధుల్లో అప్రద్దంగా ఉండాలని ఎస్పి మహేష్ బిగీతే సూచించారు. వేములవాడ భీమేశ్వరాలయంలో మహా శివరాత్రి సందర్భంగా బందోబస్తును ఆయన ఆదివారం రోజున పరిశీలించారు జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సమన్వయంతో వివరించాలని క్యూలైన్లో నియంత్రణలో సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట వేములవాడ ఏ,ఎస్పి రిత్విక్సాయి, పట్టణ సీఐ, రూరల్ సిఐలు, ఆలయఅధికారులు పాల్గొన్నారు.

# అక్క పెల్లి బుగ్గ రామలింగేశ్వర దేవాలయంలో కళ్యాణం

## మహా మృత్యుంజయ యాగం



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అక్క పెల్లిలోని శ్రీ బుగ్గ రామయ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా బుగ్గ వద్దకు అనేకమంది భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ కమిటీ మహా మృత్యుంజయ యాగాన్ని నిర్వహించారు. అనంతరము శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్క పెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం యువకులు,పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** నేడు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు పరోక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయనున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు,శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు మున్సిపల్ కార్యాల య పరిసర ప్రాంతాల్లో సాధారణ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించనున్నట్లు ఆయన వెల్లడించారు.

### ట్రాఫిక్ మళ్లింపులు అమలయ్యే ప్రాంతాలు:

ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అమరవీరుల స్థూపం నుంచి మున్సిపల్ కార్యాలయం వైపు వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదని తెలిపారు.అలాగే బస్టాండ్ ఔట్ గేట్ ప్రాంతం నుంచి బయలుదేరే వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లిస్తామని అలాగే సి.ఎస్.ఐ చర్చి జంక్షన్ పరిధిలో మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే దారులను మూసి వేయడం లేదా డైవర్షన్ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి దారితీసే అన్ని ఉప రహదారుల వద్ద పోలీసు బారికేడ్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.పరోక్ష ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఏసీపీ కోరారు.




# హోరేత్తిన శివ నామం



**వేములవాడ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** వేములవాడపట్టణంలో శివరాత్రి సందర్బంగా వేములవాడ పట్టణములో శివదీక్ష మాలస్వీకరించిన శివస్వాములు భక్తిప్రపత్తులతో శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని నియమ, నిష్ఠలతో భక్తితో ఆదివారం స్వామివారిని, ఊరేగింపుగా వెళ్లిస్వామివారిని దర్శనం చేసుకొని మాల విరమణచేస్తారు. ఈ కార్యక్రమంను ఆదివారం భజన చేస్తూ వేలాదిగా బయలు దేరారు. గ్రామాల నుండి ఇతర మండలల నుండి, స్వాములు వచ్చారు.

# భక్తి శ్రద్ధలతో దీపారాధన



**గంగాధర, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలో నేడు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఇంటింటా శివ నామ స్మరణ చేస్తూ భక్తి శ్రద్ధలతో దీపారాధన చేశారు. సూర్యాస్తమయం అనంతరం ఇంటిలో దీపం వెలిగించి, రాత్రంతా జాగరణ చేస్తూ భజన కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తి శ్రద్ధలతో దీపం వద్ద ఉపవాసం విడిచి, మొక్కులు తీర్చుకుంటారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివుని ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా నని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని నియో జకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రెండ్ల శ్రీనివాస్, కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న ,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు,తూం రాజు, వేముల అంజి, చందు,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

**చొప్పదండి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పురపాలక సంఘం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక ఈరోజు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగనుంది. ఉదయం 11 గంటలకు కొత్తగా ఎంపికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చేతులెత్తే పద్ధతిలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ను ఎన్నుకుంటారు. మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి 1వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి సరిత, 5 వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష పేర్లు వినవస్తుండగా వైస్ చైర్ పర్సన్ పదవికి గుర్రం సుజిత్ రెడ్డి, పెరుమాండ్ల మానస పేర్లు వినబడుతున్నాయి. కాగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సుల మేరకు ఈ పదవులు దక్కనున్నాయి. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవులు ఎవరికి దక్కుతాయోనన్న ఉత్కంఠ ప్రజల్లో నెలకొని ఉంది. కొత్త కార్యవర్గం ఎన్నిక అనంతరం సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా చేయించాలన్న విషయంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మతతత్వ పార్టీలకు మాలలు పనికిరారా?

- మాలలకే వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి
- మాల సంఘాల జేఏసీ బిట్లుగ్ కార్తీక్ డిమాండ్



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన జాతీయ, మతతత్వ పార్టీలకు మాల కౌన్సిలర్లు వైస్ చైర్మన్ పదవికి అర్హులు కారా అని మాల సంఘాల జేఏసీ జనరల్ సెక్రటరీ బిట్లుగు కార్తీక్ ప్రశ్నించారు. మాల కౌన్సిలర్లను కించపరచడం సరికాదని, ఈసారి తప్పనిసరిగా మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ఎస్సీ మాల వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇంతవరకు చైర్మన్ పదవి ఎస్సీ మాల వర్గానికి ఒక్కసారి కూడా దక్కలేదన్నారు. కనీసం ఈసారి అయినా వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీ ఏర్పాటు సమయంలో మాల సంఘాలు కీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని మాల సంఘాలు వినతిపత్రం సమర్పించాయని, ఆ కృషి ఫలితంగానే మెట్‌పల్లి మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అయినప్పటికీ అప్పటి నుంచి ఇప్పటివరకు మాలలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్‌పల్లి పట్టణంలో సుమారు 5,200 మంది మాల ఓటర్లు ఉన్నారని, కోరుట్ల నియోజకవర్గ పరిధిలో సుమారు 33,000 మంది మాల ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 3వ, 4వ, 16వ వార్డుల్లో మాల అభ్యర్థులు గెలిచారని పేర్కొన్నారు. గెలిచిన మాల కౌన్సిలర్లకు వైస్ చైర్మన్ పదవిని ఇవ్వడం న్యాయసమ్మతమని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కూడా మాలలకు అన్యాయం జరిగిందని, ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఎస్సీ మాలలకు కేవలం 5 శాతం మాత్రమే ఇచ్చారని విమర్శించారు. సామాజిక న్యాయం పరిరక్షణ కోసమే మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరానగర్, బంటుపేట, అంబేద్కర్ నగర్, ఆదర్శనగర్, రేగుంట, ఆర్యపేట, వెంకట్రావుపేట ప్రాంతాల మాల సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ఎస్సీ మాల వర్గానికే కేటాయించాలని నిర్ణయించా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కారం కిషోర్, బొలుమల్ల సుమన్, బక్కూరి మధు, మూగల శేఖర్, కరికి చిన్న గంగారం, దొంగేరి నరేష్, రాసమొల్ల సురేష్, కావలి బాలకిషన్, మేకల వెంకట్, మేకల రాజేష్, బూరం సంజీవ్, మేకల ఉపేందర్, భూరం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**కొనరావుపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** బంజారా సమాజానికి దారిదీపంగా నిలిచి ధర్మం, సేవ, సమానత్వం మార్గాన్ని చూపించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్, కొనియాడారు.కొండాపూర్ పరిధిలోని హనుమాన్ తండలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలని, ఆయన చూపిన బాటలో నైతిక విలువలను పెంపొందించుకోవాలని కోరారు. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. సేవాలాల్ చూపిన అహింసా మార్గం, పర్యావరణ పరిరక్షణ, వ్యసనాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. తండా వాసులు సాంప్రదాయ వేషధారణలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తండా పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని
# గోరంటాల చెందిన వ్యక్తి దుర్మరణం





**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి సమీపంలో సైకిల్ పై వెళ్తున్న గంభీరావుపేట మండలం గోరంటాల చెందిన బత్తుల రాజయ్యను70 కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మరణించాడు .పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆర్టీసీ డ్రైవర్ అదుపులోకి తీసుకున్నారు మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వరుసగా ఎలక్ట్రిక్ బస్ తో ఢీకొన్న ప్రమాదాలతో ప్రజలు బంబేలు ఎత్తుతున్నారు ఎలక్ట్రిక్ బస్సు శబ్దం వినబడక పోవడమే కారణము ప్రమాదాల కారణం అంటున్నారు.

# అమరేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**ధర్మారం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** రచ్చపల్లి, మేడారం అమరేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాంరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షు లు మిట్ట తిరుపతి, మల్లాపూర్ సర్పంచ్ మంద. శ్రీనివాస్, కిలవనపర్తి సర్పంచ్ మోతే కనుకయ్య, రచ్చపెల్లి ఉప సర్పంచ్ బైరి సురేష్, మాజీ ఎంపీటీసీ బెల్లల లక్ష్మణ్, దొంగతుర్తి మాజీ ఎంపీటీసీ దాడి సదయ్య, ధోనికేని తిరుపతిగౌడ్, ఆడువాల రవి, నాడేం శ్రీనివాస్, సాన రాజేందర్, చిన్న లచ్చయ్య, దిటి శ్రీనివాస్, సంతోష్, చింతల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య బెల్లల అనిల్, మహేష్, మెరుగు కిషన్, బెల్లల సతీష్, అరవింద్, బుర్ర అంజి, గుండా రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

# హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం పంపిణీ





**వేములవాడ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** వేములవాడ: హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకూ అల్పాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు శివరాత్రి సందర్భంగా దర్శనానికి వచ్చిన భక్తుల కోసం దాదాపు 500 మంది భక్తులకు అల్పాహారం పంచినట్లు హరిహర చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిహర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండ వేణు, వైస్ చైర్మన్ చేకూర్తి నవీన్, కోశాధికారి సింహాచలం హరికృష్ణ, కార్యదర్శి రమేష్, ప్రధాన సలహాదారుడు ఓదెల నరేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. హరిహర చారిటబుల్ ట్రస్టుకు సహాయ సహకా రాలు అందించడం వలన సామాజిక సేవలు, భక్తులకు అన్నదానము, అల్పాహారం పంపిణీ కార్యక్రమం వంటివి చేపట్టడానికి అవకాశం ఉంటుంది. కావున హరిహర చారిట బుల్ ట్రస్ట్‌కు విరాళం ఇచ్చేవారు 9032221325, 9908789005 నంబర్లకు గూగుల్ పే గాని ఫోన్ పే గాని చేయగలరు మీరు సహాయం చేసిన ప్రతి పైసా సామాజిక సేవకు ఉపయోగ పడుతుందని ట్రస్ట్ నిర్వహకులు తెలిపారు.

# స్పోర్ట్ మీట్‌లో చింతకుంట శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**రాజన్నసిరిసిల్ల, ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జోన్ ఓవర్ అల్ ఛాంపియన్ చరిత్ర సృష్టించిన విద్యార్థులు, సిరిసిల్లలో నిర్వహించిన శ్రీ చైతన్య విద్యా సంస్థలు వార్షిక క్రీడాపోటీల్లో కరీంనగర్, జిల్లా కొత్తపల్లి మం డలం చింతకుంట బ్రాంచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభకనబరిచి ఓవరాల్ ఛాంపి యన్‌షిప్‌ను సాధించారు. జోన్, స్థాయిలో జరిగిన ఈపోటీ ల్లో అన్నివిభాగాల్లో మెరుగైన ప్రదర్శనతో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపల్ రాజకుమార్ ఆచార్య మాట్లాడు తూ ప్రతిసంవత్సరం నిర్వహి ంచే క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తు న్నప్పటికీ, ఈసారి ప్రత్యేక లక్ష్యంతో శిక్షణ ఇచ్చామని తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గ దర్శకంతో ఓవరా ల్ఛాం పియన్‌షిప్‌తో పాటు బాయ్స్, చాంపియన్ షిప్కూడా గెలుచు కోవడం గర్వకారణమన్నారు. కరీంనగర్ జోన్ ఏజీఎంఎం.రాజు తెలిపిన వివరాల ప్రకారం జోన్ పరిధిలోని 16 బ్రాంచ్‌ల నుంచి సుమారు 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలకు



వేర్వేరు పోటీలు నిర్వహించామన్నారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీ బాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, 100 మీ., 400మీ. పరుగులు, రిలేరేసులు, క్యారమ్స్, చెస్పోటీలో నిర్వహించినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహు మతులు ప్రదానం చేశారు. మొత్తం పాయింట్ల ఆధారంగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ప్రకటిం చగా చింతకుంట బ్రాంచ్ విజేతగా నిలిచిం దన్నారు. విద్యార్థుల విజయంలో పీఈటీలు ప్రవీణ్, పవన్, దేవిక, సుజాత, భవాని అందిం చిన ప్రత్యేక శిక్షణ కీలక పాత్ర పోషించింద న్నారు. అలాగే జోనల్ పీఈటీలు శ్రీకాంత్, రాజేందర్, సాగర్‌లను అభినందిం చారు. అకాడ మిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఏజీఎం ఆపరేషన్స్ సదాశివ రెడ్డి, జోనల్ పీఈటీ శ్రీకాంత్ విజేతలను అభినందించారు. అకాడ మిక్ డైరెక్టర్ సీమ, జీఎం నాగేంద్ర, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య ఫోన్ ద్వారా విద్యార్థులను అభినందిం చారు. ఆల్ ఇండియా అకాడమీ కోఆర్డినేటర్ సతీష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ జయరాజు మాట్లాడుతూ విద్యలోనే కాక క్రీడల్లోనూ చింత కుంట విద్యార్థులు రాణించడం అభినంద నీయ మన్నారు. విజేతలుగా తిరిగి వచ్చిన విద్యార్థు లకు చింతకుంట బ్రాంచ్‌లో బాణాసంచా మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపల్ నీలిమ, వైస్ ప్రిన్సిపల్ బొంకూరి గోవర్ధన్, వివిధ ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో మహాశివరాత్రి వేడుకలు

## ఘనంగా మూడు రోజుల పాటు భక్తుల రద్దీ అన్నప్రసాదంతో మహా జాతర వాతావరణం



రాయికల్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. తెల్లవారు జామునే ఆలయ ద్వారాలు తెరుచుకోగా శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్రపారాయణాలు లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజలు భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి. మహాశివరాత్రి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి శివయ్యను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి మహా జాతరను తలపించింది. మహిళలు దీపారాధనలు నిర్వహించగా యువతులు ప్రత్యేకంగా భక్తి గీతాలతో సేవలు అందించారు. పురుషులు రాత్రంతా జాగరణ చేసి భజనలు, శివనామస్మరణతో ఆలయాన్ని మార్మోగించారు. ఆలయ ఈవో విక్రం గౌడ్, చైర్మన్ దానవవేని రాములు కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు పులిహోర, చక్కరపొంగలి దద్దోజనం లడ్డూ వంటి ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు వైద్య శిబిరం పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలు యువకులు మహిళా సంఘాలు స్వచ్ఛందంగా సేవలం దిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భద్రతా పరంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకు ండా స్థానిక పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి. మొత్తంగా మహాశివరాత్రి వేడుకలతో కొత్తపేట శివాలయం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోతూ భక్తిరసంతో నిండిపోయింది. భక్తుల సందడి భజనలు, అన్నప్రసాదం వాసనల మధ్య గ్రామం మొత్తం శివమయం అయింది.





## బైక్ నుంచి జారిపడి చికిత్స పొందుతూ మహిళ మృతి

కొడిమ్యాల, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన కొడిమ్యాల మండలంలో జరిగింది. ఎస్సై సందీప్ కథనం మేరకు...డబ్బు తిమ్మయపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి విజయ (57) ఈనెల 13న తన తల్లి చనిపోవడంతో కుమారునితో కలిసి నమిలికొండ గ్రామానికి వెళ్తుండగా గ్రామంలోని జెడ్పి హైస్కూల్ సమీపంలో ముందున్న స్పీడ్ బ్రేకర్‌ను అకస్మాత్తుగా గమనించి బ్రేక్ వేయడంతో వెనుక కూర్చున్న విజయ రోడ్డుపై పడిపోగా, తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలి పారు. మృతురాలి కూతురు లకుమల్ల స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బుగ్గారంలో మహాశివరాత్రి వేడుకలు





బుగ్గారం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ నాగేశ్వరాలయం లో ఉదయం రుద్రాభిషేకం, మహా చండి హోమం నిర్వహించి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ మహాదేవున్ని ప్రత్యేక పూలతో అలంకరించి అభిషేకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం మండలం తాజా మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్ స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు శాంతిసౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రముఖుల దర్శనాలు, భక్తుల రద్దీ నెలకొంది. ఈ కార్యక్రమంలో బుగ్గారం గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య,వార్డు సభ్యుడు జక్కుల లింగారెడ్డి, స్థానిక నాయకులు పెద్దన్నావేణి రాఘన్న,చుక్క సుధాకర్, గంజి జగన్,గంజి పరందాములు,పొల్లంపల్లి మల్లేశం,కట్కూరి అంజయ్య శివ దీక్ష సభ్యులు ఆలయ కమిటీ తో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి వద్ద రేకుల షెడ్ నిర్మించిన ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ గుడి వద్ద శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యం, సంతాన నాగేంద్ర స్వామి దేవతా విగ్రహాల వద్ద రేకుల షెడ్డు నిర్మించిన రాచర్ల గొల్లపెల్లి గ్రామ ఉపసర్పంచి పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డిలకు, విగ్రహాల చుట్టూ టైల్స్ ఏర్పాటుచేసిన పాముల లక్ష్మణ్ గౌడ్‌కి గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీగల ప్రకాష్ గౌడ్, రమేష్, పందిర్ల గణపతి, నారా గౌడ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.





## శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు



గంభీరావుపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

గంభీరావుపేట మండలంలో ఆదివారం రోజున మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి, మార్కండేయ ఆలయంలో శివ కళ్యాణం గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, ఆలయ అర్చకులు జంగం విద్యాసాగర్ లు కలిసి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణం లో పాల్గొన్నారు. వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి భక్తులు దేవాలయాలకు వెళ్లి భగవంతుని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భక్తి శ్రద్ధలతో అగ్ని గుండాల మహోత్సవం



శంకరపట్నం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులోని మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్ని గుండాలు దాటారు. శివాలయం ముందు ఏర్పాటు చేసిన అగ్ని గుండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు ఆ నిప్పుల పై నడుస్తూ మొక్కులు చెల్లించుకున్నారు ఈ కారిక్రమంలో ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేక్ పోలీస్ హోంగార్డ్ చాకచక్యం.. ఒక ప్రాణం రక్షణ

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):

కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని ఆదివారం కరీంనగర్ లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ హోంగార్డ్ సకాలంలో స్పందించి ప్రాణాలతో కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన సాంబారి మధు (25) కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికి గురై లోయర్ మానేరు డ్యామ్ పైనుంచి దూకేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న వెంటనే లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ హోంగార్డ్ ఎం. నారాయణ అప్రమత్తంగా స్పందించి యువకుడిని అడ్డుకుని రక్షించారు.అనంతరం మధుకు కౌన్సెలింగ్ నిర్వహించి,అతని బావకు సురక్షితంగా అప్పగించారు.సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన హోంగార్డ్ నారాయణను పోలీసు ఉన్నతాధికారులు,స్థానికులు అభినందించారు.



# మేయర్ పీఠంపై ఉత్కంఠ

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

## క్రియాశీలకంగా మారిన ఇండిపెండెంట్ అభ్యర్థులు

## క్యాంపు రాజకీయాలు హాట్ టాపిక్




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** నగర రాజకీయాల్లో మేయర్ పీఠం ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. “మేయర్ పీఠం నీదా? నాదా?” అన్నట్లుగా కాంగ్రెస్‌బీజేపీ మధ్య పోటీ తారాస్థాయికి చేరింది. ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి కాంగ్రెస్‌కు 35, బీజేపీకి 34 బలం ఉండటంతో ఒక్క ఓటే ఫలితాన్ని తేల్చే పరిస్థితి ఏర్పడింది. దీంతో కరీంనగర్ రాజకీయాలు క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నాయి.

### సీఎం స్థాయిలో ఫోకస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. కరీంనగర్ కార్పొరేషన్‌ను చేజిక్కించుకోవాలని మొదటి నుంచే భావించినప్పటికీ, స్థానిక స్థాయిలో జరిగిన వైఫల్యాలపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఉత్తర తెలంగాణలో పార్టీ బలం చాటిచెప్పాలంటే మేయర్ పీఠం సాధించాల్సిందేనని స్పష్టం చేసినట్టుగా సమాచారం.

ఈ నేపథ్యంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ రంగంలోకి దిగారు. కార్పొరేటర్లతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ సమీకరణాలపై చర్చలు జరుపుతున్నారు. అవసరమైతే చిన్న పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా మ-ుమ్మరం చేశారు.

### సీరియస్‌గా తీసుకున్న బండి సంజయ్

మరోవైపు కేంద్ర మంత్రి మేయర్ పీఠాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా సమన్వయం చేస్తూ వ్యూహరచన చేస్తున్నారు. అత్యధిక స్థానాలు సాధించిన పార్టీగా మేయర్ పీఠంపై తమకే హక్కు ఉందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. స్వతంత్రులు, రెబెల్ కార్పొరేటర్ల మద్దతు తమవైపే ఉంటుందని వారు నమ్ముతున్నారు.

### ఎవరి వైపు తూగుతుంది త్రాసు?

ఇప్పుడంతా స్వతంత్రులు, చిన్న పార్టీల వైఖరిపైనే ఆధారపడి ఉంది. క్రాస్ ఓటింగ్ జరుగుతుందా? లేక పార్టీ విప్ కఠినంగా అమలవుతుందా? అన్నదే కీలకం. ఒక్క ఓటు తేడాతో ఫలితం మారే అవకాశం ఉండటంతో రెండు పార్టీలూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.

### రాజకీయంగా కీలక మలుపు

కరీంనగర్ మేయర్ పీఠం పోరు కేవలం స్థానిక ఎన్నికగా కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిష్టాత్మక పోరుగా మారింది. ఫలితం ఎలా వచ్చినా ఉత్తర తెలంగాణలో రాజకీయ సమీకరణాలపై దీని ప్రభావం స్పష్టంగా ఉండనుంది. ప్రస్తుతం కరీంనగర్ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ గరిష్ట స్థాయికి చేరింది. మేయర్ పీఠం ఎవరిదో తెలియాలంటే మరికొన్ని గంటలు వేచిచూడాల్సిందే!

### క్యాంపు రాజకీయాలు హైలైట్

ఎన్నికల ఫలితాల అనంతరం అనూహ్యంగా క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. మొదట మేయర్ ఆశలు వదిలేశారన్న ప్రచారం ఉన్న కాంగ్రెస్, హుటాహుటిన క్యాంప్ ఏర్పాటు చేసి కార్పొరేటర్లను తరలించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సభ్యులను ఒకేచోట ఉంచి భవిష్యత్ హామీలు, పదవుల సమీకరణాలపై చర్చలు జరుగుతున్నాయి. బీజేపీ కూడా తమ శ్రేణులను సమీకరించుకుని అప్రమత్తంగా ఉంది. క్రాస్ ఓటింగ్ అవకాశాలను అరికట్టేందుకు రెండు ప్రధాన పార్టీలూ విప్ అమలుపై దృష్టి పెట్టాయి.కాంగ్రెస్ 14,బీఆర్ఎస్ 9,ఎంఐఎం 3,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 2 స్వతంత్రులు, ఎక్స్ ఆపిషియో సభ్యులతో కలిపికాంగ్రెస్ కు 35,బీజేపీ కి 34 మద్దతు ఉందని విశ్వసనీయ సమాచారం .కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు, ఎంఐఎం కార్పొరేటర్లు, స్వతంత్రుల మద్దతుతో మ్యాజిక్ ఫిగర్‌కు చేరువలో ఉన్నామనే అంచనా వేస్తున్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులను కలుపుకుంటే గెలుపు సాధ్యమని విశ్వసిస్తున్నారు. అయి-ంతే బీజేపీ మాత్రం తమ సంఖ్యాబలం, రెబెల్ మద్దతుతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



**గంభీరావుపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** 287వ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని జగదాంబ తండలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లోని జగదంబ తండా గ్రామం నుండి బంజారాల ఆరాధ్య గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తండవాసులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం , జగదాంబ తండా లో భోగ్ ఇచ్చి, దమ్మనపేట, ముస్తఫా నగర్, గంభీరావుపేట వరకు పెద్ద ఎత్తున తండావాసులు తెల్ల జెండాలతో బైక్ ర్యాలీ తీశారు. పలువురు మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల కోసం చేసినటువంటి కృషిని గుర్తుతెచ్చుకుంటూ వారి యొక్క జయంతిని ప్రతి సంవత్సరం ప్రతి గిరిజన బిడ్డ ఒక పండగలాగా జరుపుకుంటూ కలసికట్టుగా నృత్యాలు చేశారు. సంచరాలుగా జీవిస్తున్న బంజారాలను స్థిర నివాసం ఏర్పాటు కోసం. ఎంతో కృషి చేశారుకాబట్టి సేవాలాల్ జయంతిని ప్రతి సంవత్సరం ఆనవాయితిగా జరుపుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమానికి జగదంబ తండా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అజ్మీర సాయి చరణ్ నాయక్, అజ్మీర సురేందర్ నాయక్, భూక్యా సురేంద్రనాయక్, బానోత్ రాజేందర్ నాయక్, అజ్మీరా విగ్నేష్ నాయక్, భూక్యా విట్టల్ నాయక్, అజ్మీరా దేవేందర్ నాయక్, మూడు సాయి నాయక్ లు పాల్గొన్నారు.

## రాచర్ల తిమ్మాపూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం నేడే





### మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలోని మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమైనట్టు దేవాలయ కమిటీ అధ్యక్షుడు దినేష్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం రోజున ఉదయం ఎనిమిది గంటలకు గంటల 30 నిమిషాలకు నుంచి రాత్రి 11:30 వరకు లింగోద్భవ సమయం స్వామివారికి లగన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించబడును. సోమవారం ఉదయం 10:30 కు శ్రావణ నక్షత్ర అభిజిత్ లగ్నం శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుందని ఒంటిగంటకు అన్న పూజా కార్యక్రమం, నాలుగు గంటల వరకు స్వామి పల్లకి సేవ ఊరేగింపు, 6:30 కు మహాలింగార్చన జరుపబడును. తిమ్మాపూర్ పాలకవర్గం, దేవాలయ కమిటీ, గ్రామ ప్రజలు తెలిపారు.

## శివలింగానికి అభిషేకం చేసిన సర్పంచ్ పడిదం లావణ్య, మొగిలి దంపతులు



**ఎండపల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చర్లపల్లి హనుమాన్ ఆలయంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి దంపతులు కుటుంబ సమేతంగా శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు, కాగా శివరాత్రి సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ ,పంచాయతీ పాలక వర్గ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు,ఆలయ పరిసర ప్రాంతాలను సుందరమయంగా అలంకరించారు,

# శంకరపట్నం మండలంలో వరుస దొంగతనాలు



**శంకరపట్నం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో రెండు ఇళ్లలో చోరీకి తెగబడ్డారు బాధితుల కథనం ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన మడ్డీ శ్రీనివాస్, పెసర రాజేశ్వరి అను వ్యక్తులు హైదరాబాదులో చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మహాశివరాత్రి సందర్భంగా జాగారం నిమిత్తం స్వగ్రామం వచ్చి ఇంటికి వెళ్లి చూసేసరికి ఇంటికి తాళం పగలగొట్టి ఉందని లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం సైతం పగలగొట్టి ఉండడంతో లబోదిబోమన్నారు. శనివారం అర్ధరాత్రి దొంగలు చొరబడి ఉంటారని అనుమాన వ్యక్తం చేశారు. మడ్డి శ్రీనివాస్ ఇంట్లోని బీరువాను పగలగొట్టి బంగారం ఎత్తుకెళ్లగా, పెసర రాజేశ్వరికి చెందిన మూడు బంగారు ఉంగరాలు, 35 తులాల వెండి, 20వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు వా పోయింది ఇదే గ్రామానికి చెందిన మాడ వెంకట్రెడ్డి అనే మరొక్క వ్యక్తి ఇంటిముందు వాహనని సైతం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శేఖర్ రెడ్డి బాధితులు తెలిపిన వివరాలను నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు**

**ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి దంపతులు**

**ఎండపల్లి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**



శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి, ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజలు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని శివాలయాలు ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల ఆలయం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది.వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.కోటేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు మట్టితో శివలింగాలు,ప్రమిదలు రూపొందించి ఆలయ ప్రాంగణాల వద్ద జాగరణ పాటిస్తారు. కోటిలింగాల వద్ద గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు,



# జిల్లాస్థాయి సీఎం కప్ టేబుల్ టెన్నిస్ పోటీలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ ప్రణయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, టేబుల్ టెన్నిస్ ఆడడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఈ పోటీలు




యువతలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ఇక్బాల్, అబ్దుల్ రజాక్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలు

**భీమారం, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

భీమారం మండలం రాజలింగంపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, శివపార్వతుల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదం వితరణ చేసారు. ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లగా మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు.ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు



## జంగమయ్య పురాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని జంగమయ్య పురాతన శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జంగమయ్య శివాలయ మఠం చంద్రమౌళి పంతులు కమిటీ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. తెల్లవారుజామున నుంచే మహాశివుడికి పవిత్ర అభిషేకాలు నిర్వహించి, వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి బారులు తీరారు. మహిళలు, యువకులు, వృద్ధులు పాల్గొని భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి స్వామివారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రగా గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కొనసాగగా భక్తులు హరహర మహాదేవ శబ్దాలతో భక్తి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆలయంలో స్వామివారి ఉత్సవాలు, హారతులు నిర్వహించి వేడుకలను ఘనంగా ముగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, తాగునీరు మరియు ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో మార్మోగింది.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**భక్తులతో ముచ్చటించి, సౌకర్యాలపై స్పందన తెలుసుకున్న ఇంచార్జి కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తుల మధ్యకు వెళ్లిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల స్పందనను నేరుగా తెలుసుకున్నారు.దర్శనానికి వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన సౌకర్యాలు భక్తులకు ఎంతవరకు ఉపయుక్తంగా ఉన్నాయో ఆరా తీశారు.పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఇతర చర్యలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా దర్శన క్యూ లైన్ వైపు వెళు_న్న మహిళలతో కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. “జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఎదు-రవుతున్నాయా?” అంటూ ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు స్పందిస్తూ, యంత్రాంగం చేసిన

